చిన్న చిన్న రాళ్లు చిల్లర దేవుళ్లు... నాగులేటి నీళ్లు నాపరాళ్లు.. సజ్జ, జొన్న కూళ్లు సర్పంబులును తేళ్లు, పల్నాటి సీమ పల్లెటూళ్లు.. అని పలనాటి వైభవం, చరిత్ర గురించి శ్రీనాథుడు తన ఆసు కవిత్వాల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పారు. క్రీస్తు శకం ఆరంభంలోనే ఆచార్య నాగార్జునుడి బోధనలతో ప్రపంచ నలుమూలలా విద్యా, విజ్ఞాన వీచికలు ప్రసరింపజేసిన పవిత్ర భూమి పల్నాడు. వ్యక్తి స్వార్థం కంటే సమాజం గొప్పదని, బడుగువర్గాల అభ్యున్నతే ధ్యేయంగా...అంటరానివారి ఆలయ ప్రవేశం.. చాపకూటి సిద్ధాంతం..కడజాతి వారిని దత్తత తీసుకోవటం వంటి పలు సంస్కరణలతో సమతావాదిగా పేరొందిన బ్రహ్మనాయుడు పాలించిన ప్రాంతం. అకుంఠిత దీక్ష, పట్టుదల, రాజకీయ చతురతతో ఆడది అబలకాదని చాటిచెప్పిన నాయకురాలు నాగమ్మ వీర భూమి ఈ ప్రాంతం. మగువ మాంచాల పతిభక్తి.. పేరిందేవి సతీ సహగమనం.. బాలచంద్రుడి పరాక్రమం.. కన్నమదాసు ప్రభుభక్తితో పల్నాడు 12వ శతాబ్దంలోనే చరిత్రకెక్కింది. – గురజాల


నియోజకవర్గ ముఖచిత్రం – గురజాల


గురజాలలోని ప్రధాన కూడలి

పల్నాట.. పుష్కలంగా గనులు

- 12వ శతాబ్దంలోనే చరిత్రకెక్కిన బ్రహ్మనాయుడి చాపకూడు
- తొలి మహిళా మంత్రిణి, నాయకురాలు నాగమ్మ ఏలిన ప్రాంతం
- బౌద్ధమత స్థాపనకు కేంద్ర బిందువు
- లైమ్ సిటీగా ఖ్యాతిగాంచిన పిడుగురాళ్ల
- సిమెంట్ పరిశ్రమలకు కేంద్ర బిందువు దాచేపల్లి

ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంగా ఉన్న సమయంలో పల్నాడు నియోజకవర్గంలో ఉన్న గురజాల ఆ తర్వాత నియోజకవర్గంగా ఏర్పడింది. ఒకప్పుడు ఫ్యాక్షనిజం.. మావోయిజంతో రక్తమోడింది. కక్షలు, కార్పణ్యాలు..రాజకీయ కక్షలతో అట్టుడికింది. విద్యపై ప్రభుత్వాలు దృష్టిపెట్టడంతో క్రమేపీ ఫ్యాక్షన్ తగ్గుముఖం పట్టి అభివృద్ధి వైపు దూసుకెళ్తోంది. దాచేపల్లిలో నాయకురాలు నాగమ్మ, గురజాలలో బ్రహ్మనాయుడు విగ్రహాలను ఏర్పాటు చేశారు.



పల్నాటి చరిత్ర, యుద్ధం

క్రీస్తుపూర్వం ఆచార్య నాగార్జునుడి బోధనలతో బౌద్ధ మత స్థాపనకు ఈ ప్రాంతం కేంద్ర బిందువుగా నిలిచింది. ఆదిమవాసులు నాగమతవలంబులు, పల్లవుల ఇక్కడ రాజ్యం స్థాపించారు. క్రీ.శ.9వ శతాబ్దంలో వేలూరి ఆలయం తామ్రశాసనం వీరకుర్చుడు కన్యను వివాహమాడి రాజ్యాన్ని స్థాపించినట్లు చరిత్ర చెబుతుంది. ఆ తర్వా పల్నాటిని హైహయ నాయకులు పాలించారు. హైహయ వంశపురాజు అలుగురాజు గురజాలను రాజధానిగా చేసుకుని పలనాడుని పాలించాడు. అతని వారసుడు నలగాముడు గురజాల రాజధానిగా, నలగాముడి సోదరుడైన మలిదేవుడు మాచర్ల రాజధానిగా చేసుకుని పాలించారు. దాయాదులైన వీరి మధ్య జరిగిన పోరే ఆంధ్ర కురుక్షేత్రంగా పేరుగాంచిన పల్నాటి యుద్ధం.

- 1176–82 మధ్య పల్నాటి యుద్ధం చాపకూడు సిద్ధాంతకర్త బ్రహ్మనాయుడు, తొలి మహిళా మంత్రిణి, నాయకురాలు నాగమ్మ మధ్య జరిగింది. దాచేపల్లి మండలం గామాలపాడులో నాయకురాలు నాగమ్మ శివాలయం నిర్మించింది. ఆ తర్వాత ఈ ప్రాంతాన్ని పద్మనాయకులు, కాకతీయులు, కొండవీటి రెడ్డిరాజులు, విజయనగర రాజులు, గోల్కొండ నవాబు, ఆర్కాట్ నవాబు పాలించారు. తరువాత బ్రిటిష్ వారు పాలన సాగించారు.

అభివృద్ధి పరుగులు..

- గురజాల నియోజకవర్గం పరిధిలోని పిడుగురాళ్ల మండలం బ్రహ్మణపల్లి వద్ద రూ.500 కోట్లతో 600 పడకల ప్రభుత్వ హాస్పిటల్, మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టారు.
- నియోజకవర్గం పరిధిలో అద్దంకి–నార్కెట్‌పల్లి హైవే, దాచేపల్లి–మాచర్ల హైవేలు ఉండటం వలన శరవేగంగా అభివృద్ధి చెందుతుంది.

కాసు మహేష్‌రెడ్డిదే అత్యధిక మెజార్టీ



2019 జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి టీడీపీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావుపై 28,613 భారీ మెజార్టీతో గెలిచారు. నియోజకవర్గ చరిత్రలో యరపతినేనిపై కాసు మహేష్‌రెడ్డి సాధించిన మెజార్టీ అత్యధికం కావటం విశేషం.

నియోజకవర్గం స్వరూపం



గురజాల నియోజకవర్గం పరిధిలో తొలుత గురజాల, రెంటచింతల, దాచేపల్లి, మాచవరం, పిడుగురాళ్ల మండలాలు ఉన్నాయి. 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో గురజాల నియోజకర్గం నుంచి రెంటచింతల మండలాన్ని మాచర్లలో కలిపారు. 14సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పటి వరకు కాంగ్రెస్ అభ్యర్థులు 6సార్లు, టీడీపీ అభ్యర్థులు 5 సార్లు, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఒకసారి, సీపీఐ అభ్యర్థి ఒకసారి, ఇతరులు ఒకసారి విజయం సాధించారు.

చరిత్ర ప్రసిద్ధి..

- దాచేపల్లి పట్టణంలో మొహర్రం వేడుకలు, గురజాల పట్టణంలో శ్రీ పాతపాటేశ్వరమ్మ తల్లి తిరునాళ్లకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తరలివస్తారు.
- దాచేపల్లి దాచేపల్లి మండలం తంగెడ గ్రామంలో మాచిరాజు ప్రభువు ఈ గ్రామంలో 100 బావులు తవ్వించి, 100 దేవాలయాలు కట్టించారు. ఈ గ్రామం చుట్టూ 8 కిలోమీటర్ల విస్తీర్ణంలో కోటగోడ ఉంటుంది.
- దాచేపల్లి పిడుగురాళ్లలో అభయ ఆంజనేయస్వామి రథోత్సవం, పెదగార్లపాడులో రథోత్సవం కన్నుల పండువలా జరుగుతాయి.

ఓటర్ల వివరాలు

నియోజకవర్గంలో మొత్తం 2,73,971

పురుషులు	మహిళా ఓటర్లు	ఇతరులు
1,33,353	1,40,576	42

గురజాల నియోజకవర్గంలో సంక్షేమ ఫలాలు ఇలా..

సంక్షేమ పథకం	లబ్ధిదారులు	లబ్ధి(రూ.కోట్లలో)
అమ్మఒడి	36,449	155.40
జగనన్న విద్యా దీవెన	19.287	56.97
జగనన్న వసతి దీవెన	16.613	19.04
రైతుభరోసా	44,613	203.83
పంట నష్ట పరిహారం	14,387	19.89
సున్నావడ్డీ రుణాలు	10.407	3.88
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	1.046	0.83
మత్స్యకార భరోసా	2	0.002
వైఎస్సార్ పింఛను కానుక	48.181	452.65
వైఎస్సార్ చేయూత	17.110	76.80
వైఎస్సార్ ఆసరా	38.653	75.77
సున్నా వడ్డీ	59.598	11.69
కాపు నేస్తం	2.684	9.20
ఈబీసీ నేస్తం	5.900	16.12
వైఎస్సార్ కల్యాణ మస్తు	54	0.46
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	16.398	68.77
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ఆసరా	10.150	6.92
హౌసింగ్ డిబిటి	3.531	27.41
వైఎస్సార్ బీమా	801	12.60
వైఎస్సార్ వాహన మిత్ర	1.594	5.19
నేతన్న నేస్తం	16	0.1248
జగనన్న చేదోడు	1.971	3.75
జగనన్న తోడు వడ్డీ	5.644	0.25
జగనన్న తోడు రుణాలు	8.186	15.24
జగనన్న గోరుముద్ద	21.396	21.19
రైస్‌కార్డులు	96.127	209.97
ట్యాబ్‌లు	2.248	3.76
విద్యా కానుక	21.128	15.00
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	8.003	14.98
లబ్ధిదారులు మొత్తం	5.12.805	1507.81

ఫ్యాక్షన్ రెక్కలు తెంచి..

- దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యం కల్పించటంతో నియోజకవర్గంలో ఫ్యాక్షన్ రెక్కలు తెగిపోయాయి. ప్రజలు ప్రగతివైపు అడుగులు వేస్తున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నియోజకవర్గంలోని పల్లెలు దినదినాభివృద్ధి చెందుతూ ప్రశాంతంగా ఉన్నాయి.
- గురజాల నియోజకవర్గంలో వరి, పత్తి, మిరప పంటలు సాగవుతున్నాయి. గురజాల నియోజకవర్గం పరిధిలోని పిడుగురాళ్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటైంది. దాచేపల్లి, గురజాల నగర పంచాయతీలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేశారు.

నియోజకవర్గంలో రాజకీయ పోరు..

- ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో బెల్లంకొండ, గురజాల, పిడుగురాళ్ల ప్రాంతాలు కలిపి పల్నాడు నియోజకవర్గంగా ఉంది.
- 1952లో పల్నాడు నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల్లో కాసు బ్రహ్మానందరెడ్డిపై కొలా సుబ్బారెడ్డి గెలిచారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా 1955లో గురజాల నియోజకవర్గం ఏర్పడింది. 1955 నుండి 2019 వరకు 14సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ నియోజకవర్గానికి 1955లో జరిగిన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో 63,317 ఓట్లు పోలైయ్యాయి. ఈ ఎన్నికల్లో క్రిషికర్ లోక్ పార్టీ నుంచి మండవ బాపయ్య చౌదరి పోటీ చేసి సీపీఐ అభ్యర్థి కొలా సుబ్బారెడ్డిపై 8,097 ఓట్లతో విజయం సాధించారు.
- 1962, 1967లో కాంగ్రెస్ అభ్యర్థిగా కొత్త వెంకటేశ్వర్లు పోటీచేసి సీపీఐ అభ్యర్థి కొలా సుబ్బారెడ్డిపై 4,624 ఓట్లు, స్వాతంత్ర అభ్యర్థి జి. చిన్న మల్లికార్జునరావుపై 7,077 మెజార్టీతో గెలుపొందారు.
- 1972లో కమ్యూనిస్ట్ పార్టీ నుంచి మందపాటి నాగిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి కొత్త వెంకటేశ్వర్లుపై 8,377 ఓట్లతో గెలిచారు. 1978లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన గడిపూడి మల్లికార్జునరావు సీపీఐ అభ్యర్థి మందపాటి నాగిరెడ్డిపై 23,248 ఓట్లతో గెలిచారు.
- 1983లో టీడీపీ నుంచి జూలకంటి నాగిరెడ్డి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి కెవీ. కృష్ణారెడ్డిపై 12,722 ఓట్లతో విజయం సాధించారు.
- 1985లో టీడీపీ నుంచి ముత్యం అంకిరెడ్డి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి కేవీ. కృష్ణారెడ్డిపై 3,603 ఓట్లతో గెలిచారు.
- 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా కాయితీ వెంకటనర్సిరెడ్డి పోటీచేసి టీడీపీ అభ్యర్థి ఆర్. సాంబశివరావుపై 23,145 ఓట్లతో విజయం సాధించారు.
- 1994లో టీడీపీ నుంచి యరపతినేని శ్రీనివాసరావు కాంగ్రెస్ అభ్యర్థి కనకం రమేష్ చంద్రదత్తుపై 23,958 ఓట్ల తేడాతో గెలుపొందారు.
- 1999, 2004లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన జంగా కృష్ణమూర్తి టీడీపీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావుపై వరుసగా 131, 8,343 ఓట్లతో గెలిచారు.
- 2009, 2014 టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన యరపతినేని శ్రీనివాసరావు వరుసగా కాంగ్రెస్ అభ్యర్థులు అలా వెంకటేశ్వర్లు, జంగా కృష్ణమూర్తిపై 10,021, 7,187ఓట్లతో గెలిచారు.

క్లుప్తంగా

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు



గురజాల: తెలుగుదేశం పార్టీ అవలంబిస్తున్న పద్ధతులు నచ్చక వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. పిడుగురాళ్ల వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురజాల మండలం పల్లెగుంత గ్రామానికి చెందిన పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. జాస్తి శంకరయ్య, నాగేశ్వరరావు, ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు, ముప్పాళ్ల ఆంజనేయులు, గోళ్ల రామయ్యలతో పాటు మరికొంతమంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ మల్లయ్య, మాజీ ఎంపీటీసీ షేక్ నాసర్ సైదా, బాలా, గంటా వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

కారెంపూడి: కారెంపూడి శివారు కారెంపూడి తండాకు చెందిన 15 కుటుంబాలు మంగళవారం సాయంత్రం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వారందరికి ప్రభుత్వ విప్, వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి పీఆర్కే పేరు పేరునా అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు టీడీపీకి చెందిన తమకు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా గత ఐదేళ్లలో అందాయని వారు సంతోషం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ విజయం కోసం తామంతా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ తండా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాలి

మాచర్ల రూరల్: ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాయవరం గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓట్లు సీట్లుకోసం చంద్రబాబు అలవికాని హామీలు ఇచ్చి ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కూటమి నాటకాలతో వస్తున్నాడని, చెప్పినవే చేసి చేయగలిగినవే చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు బాసటగా నిలవాలని ఆయన కోరారు.

ముస్లిం రిజర్వేషన్లు అంగుళం కూడా కదలనివ్వం

గురజాల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన ముస్లిం రిజర్వేషన్లను అంగుళం కూడా కదలనివ్వమని గురజాల అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం నగర పంచాయతీ పరిధిలోని 11, 12, 13, 14, 15, 16, 17 వార్డుల్లో అయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా బ్రహ్మనాయుడు ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంలోని అగ్రనేతలంతా తాము అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేస్తామని చెబుతున్నారని, కానీ మహానేత ఇచ్చిన రిజర్వేషన్లను జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగించేందుకు ఎంతవరకైనా పోరాటం చేస్తారని చెప్పారు. ముస్లిం రిజర్వేషన్ల కొనసాగింపునకు సీఎం జగన్ సంపూర్ణ మద్దతు తెలిపారని, బీజేపీతో జతకట్టిన టీడీపీ, జనసేన నేతలు ముస్లిం రిజర్వేషన్ల రద్దుకు మద్దతు తెలుపుతున్నారన్నారు. నారాయణపురాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, వడియరాజులను క్వారీలకు యజమానులను చేశామని ఎమ్మెల్యే కాసు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, వైస్ చైర్మన్లు కొమెరబత్తిన విజయ్‌కుమార్, షేక్ ఖాదర్‌భాషా, మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్‌రెడ్డి, బుగ్గ విజయ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్‌హుస్సేన్, కౌన్సిలర్లు నాగుబండి గురువులు, దేవళ్ల లక్ష్మీ ప్రసన్న, వందనపు వెంకట్రామయ్య, కో ఆప్షన్ సభ్యుడు వేల్పుల ధర్మదేవ్, సయ్యద్ రఫీ, నాయకులు కొలా జంపాలరెడ్డి, కొలా వెంకటరెడ్డి, బత్తుల బయ్యన్న, దేవళ్ల రఘు, వేముల తిరుపతయ్య, బత్తుల బాలయ్య, బత్తుల వెంకయ్య, పల్లె వెంగళరెడ్డి, ధర్మవరపు కొండలు, షేక్ సైదా పాల్గొన్నారు.


నారాయణపురం ప్రచారంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

మాచర్లలో పీఆర్కే విస్తృత ప్రచారం

మాచర్ల: మాచర్ల పట్టణంలో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎన్నికల ప్రచారాన్ని మండుటెండలో నిర్వహించారు. పట్టణంలోని దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నుంచి రింగ్ రోడ్డు సెంటర్ వరకు ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మరోసారి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వ్యాపార, చేతివృత్తులు, తోపుడుబండ్లు, అన్ని వర్గాలకు చేయూతనందిస్తానన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసి, అందరికి సహాయ సహకారం అందించామన్నారు. నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనికుమార్‌యాదవ్, ఎమ్మెల్యేగా తనను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. మెకానిక్ షెడ్లు, వస్త్రవ్యాపారులు, కిరాణా షాపులు, ఎరువుల కొట్లు అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పీఆర్కేను ఘనంగా సత్కరించి ప్రజలు తమ అభిమానాన్ని చాటుకున్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

ఎన్నికల కోడ్ ఉల్లంఘన

గురజాల: తెలుగుదేశం పార్టీ నాయకులు యధేచ్ఛగా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారు. మండల పరిధిలోని పల్లెగుంత గ్రామంలో గోగులపాడు రోడ్డు వద్ద గల విద్యుత్ మోటారు నుండి పైపు లైను లాగి ఓటర్లకు నీటిని అందించే ప్రయత్నం చేసారు. విషయం తెలుసుకున్న పంచాయతి కార్యదర్శి తెడ్లా గురుప్రసాద్, ఎస్ఐ రంజన్ కుమార్‌లు పల్లెగుంత గ్రామానికి వెళ్లి పనులు నిలుపుదల చేశారు. ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో ఎటువంటి అభివృద్ధి పనులు చేయరాదని హెచ్చరించారు. వేసిన పైపులను తొలగించి పంచాయతీ కార్యాలయానికి తరలించారు. రానున్న ఎన్నికల్లో విజయం సాధించాలనే ఆకాంక్షతో ఓటర్లకు ప్రలోభాలకు గురిచేసే పనిలో టీడీపీ నాయకులు నిమగ్నమయ్యారు.



పెనుగాలికి నేలమట్టమైన బొప్పాయి తోట

మాచవరం: పెనుగాలికి రెండు ఎకరాల్లోని బొప్పాయి తోట పూర్తిగా నేలమట్టమైన ఘటన మండలంలోని మోర్జంపాడు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బూర్గుల కొండయ్య తనకున్న రెండు ఎకరాల్లో బొప్పాయి పంట సాగుచేశాడు. పంట చేతికి వచ్చే సమయంలో సోమ వారం రాత్రి వీచిన పెనుగాలులకు తోట మొత్తం నేలవాలింది. దీంతో సుమారు రూ.4లక్షల వరకు నష్టం వాటిలినట్లు రైతు కొండయ్య తెలిపారు. ఉద్యానశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాయం అందించాలని కోరారు.


మోర్జంపాడులో నేలమట్టమైన బొప్పాయి తోట

మండలంలో భారీ వర్షం : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం భారీ వర్షం కురిసింది. గత వారం రోజులుగా అధిక ఉష్ణోగ్రతలు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు గురయ్యారు.

సేవ చేసే అవకాశం ఇవ్వండి

గురజాల: ఎమ్మెల్యేగా కాసు మహేష్‌రెడ్డి, ఎంపీగా అనిల్‌కుమార్ యాదవ్‌కు సేవ చేసుకునే అవకాశం మ జుడారి ఇవ్వాలని కౌన్సిలర్ పోలు వీరారెడ్డి , మార్కెట్ యార్డు చైర్మన్ కె ఆంద్రెయ్య కోరారు. నగర పంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో గురజాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించేలా చర్యలు చేపడతామన్నారు. ప్రచారంలో పట్టణ కన్వీనర్ అన్నారావు, కౌన్సిలర్‌లు కుక్కమూడి అనిల్‌కుమార్, బండి రవికుమార్, నాయకులు బి ఇష్టకామిరెడ్డి,మన్నెం ప్రసాద్, జక్కా రమణ, కర్రా చిన కోటేశ్వరరావు, కర్రా గిరిబాబు, మంచి అంజి,గంధం చిన్నా పాల్గొన్నారు.

నా బిడ్డను ఆశీర్వదించండి

పీఆర్కే తల్లి రాములమ్మ

కారెంపూడి: ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ని గెలిపించాలని కోరుతూ పీఆర్కే తల్లి పిన్నెల్లి రాములమ్మ, చెల్లి జవ్వాజి నాగమణి మండలంలోని చినకొదమగుండ్ల, చినగార్లపాడు గ్రామాల్లో మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ బొమ్మిన సావిత్రి, వైఎస్సార్‌సీపీ మండల మహిళా కన్వీనర్ మేకపోతుల వెంకటరమణ, అల్లయ్య, వైఎస్సార్‌సీపీ మండల ఎలక్షన్ ఇన్‌ఛార్జి దోర్నాల సాంబిరెడ్డి,గ్రామ సర్పంచ్ జెడ్డా కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ యర్రంరెడ్డి వీరారెడ్డి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం చినగార్లపాడు గ్రామానికి చేరుకున్న పిన్నెల్లి రాములమ్మ, కుమార్తె నాగమణికి గ్రామ సర్పంచ్ బద్దూరి బుజ్జి, శ్రీనివాసరెడ్డి, అన్నపరెడ్డి పుల్లారెడ్డి, చింతలచెర్వు వాసురెడ్డి, ఎంపీటీసీ సుంకర డేవిడ్‌లు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.


ప్రచారంలో పాల్గొన్న పీఆర్కే తల్లి రాములమ్మ

సామాజిక న్యాయం పాటించిన జగన్

వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్

విజయపురిసౌత్: సామాజిక న్యాయం పాటించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులతో కలిసి విజయపురిసౌత్ దేశవరపు క్యాంప్ తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన 90 శాతం మంది ప్రజలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి పూర్తి స్థాయిలో వీరి సమగ్ర అభివద్ధికి తగిన ప్రాధాన్యం దక్కలేదన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం అయిన తరువాత 90 శాతం ఉన్న ఎస్సీ , ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల అభివద్దే ప్రధాన అజెండాగా పాలన చేశారన్నారు. ఎస్సీ , ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 శాతం నామినేటెడ్ పదవులను కట్టబెట్టిన ఘనత దేశంలో సీఎం జగన్ కే దక్కిందన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సభావత్ రవి నాయక్ , గిరిజన నాయకులు రమావత్ మధ్య నాయక్, కేతావత్ శ్రీను నాయక్, సున్నావత్ రంగా నాయక్ , కేశానాయక్. రమావత్ బ్రహ్మం నాయక్, అంజని కుమార్ నాయక్, స్వాతంత్ర నాయక్, బి. రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్

పాలువాయి జంక్షన్‌లో ముమ్మరంగా తనిఖీలు

రెంటచింతల: సార్వత్రిక ఎన్నికల వల్ల ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని మండల ఎన్నికల నియమ నిబంధనల పర్యవేక్షణ అధికారి కె. పాపయ్య అన్నారు. మంగళవారం ఆయన తన సిబ్బందితో కలిసి మండలంలోని పాలువాయి జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పాపయ్య మాట్లాడుతూ గ్రామాలలో పర్యటిస్తూ అనుమానాస్పదంగా వెళుతున్న వాహనాలను, చెక్‌పోస్టుల వద్ద ఆకస్మికంగా తనిఖీలు చేపడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. వివిధ రకాల వాహనాలతో పాటు ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల్లో కూడ సోదాలు చేపట్టినట్లు తెలిపారు. మండల ప్రజలు వివిధ ప్రాంతాలకు వెళ్లే సమయంలో వాహనాల్లో పరిమితికి (రూ.50 వేలు) మించి నగదు తీసుకువెళ్లరాదన్నారు. అక్రమ మద్యం, భారీగా బంగారం, వెండి వస్తువులు తరలింపును నియంత్రించేందుకు ఉన్నతాధికారుల సూచన మేరకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. మండల ప్రజలు కూడా గ్రామాల్లో ఎక్కడైనా ఎన్నికల నియమ నిబంధనలకు వ్యతిరేక పనులకు పాల్పడుతున్న వెంటనే తమకు ఎన్నికల సంఘం నూతనంగా ఏర్పాటు చేసిన సి–విజిల్ యాప్ ద్వారా సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.


పాలువాయి జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న మండల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి కె. పాపయ్య